భం గురువాణి


ఏప్రిల్ 3, 2025 సంచిక : 245

# ధర్మమార్గంలో దళారుల మాటలు నమ్మవద్దండి

హిందువులకు ఒక దేవుడు, ముస్లింలకు ఒక దేవుడు క్రైస్తవులకు ఒక దేవుడు అని సృష్టించినది నిజాయితీ గల మతప్రవక్తలు, సద్గురువులు కాదు! వీరి మధ్యలో చొరబడినటువంటి ధర్మమార్గపు దళారులు. వీరినే రిలీజియస్ బ్రోకర్స్ Religious Brokers అని అంటారు. వీరి వల్ల ధర్మం చెడిపోతూ ఉంది. ఇటువంటి దళారుల మాటలు నమ్మి మోసపోకండి. కుల, మత భేదాలను పెంచుకోవద్దండి. మత కలహాలకు పాల్పడి ఒకరినొకరు చంపుకోవద్దండి. అందరికీ దేవుడు ఒక్కడే.

" ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపలనుండు లీనమై
ఎవ్వని యందుండు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం
బెవ్వడనాది మధ్యలయుడెవ్వడు సర్వంతానుయైన
వాడెవ్వడు వానినీశ్వరునినాత్మ భవున్ శరణంబువేడెదన్"

కనుక శిష్యభక్తాదులారా ! పోషించేవాడవు నువ్వే, పుట్టించేవాడవు నీవే, చంపేవాడవు నీవే, నొసట రాత రాసేవాడవు నీవే, కవ్వించేవాడవు నీవే, ఏడ్పించేవాడవు నీవే. మేము ఎన్ని స్తోత్రాలు చేసినా, ఎన్నో రీతులుగా పొగిడినా దానిని మించి నీవు ఉన్నావు పరమాత్ముడా అని భావం. ఇక్కడ హిందువులు పిలిచినా, ముస్లింలు పిలిచినా క్రైస్తవులు పిలిచినా, ఆ దేవదేవుడు ఒక్కడే. కనుక అందరూ ఈ భావాన్ని



పెంపొందింపచేసుకొని కులమతాలకు అతీతంగా మతకలహాలకు దూరంగా జీవనం సాగించగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.





శ్రీశ్రీ సద్గురు బాబా అన్వరానంద వారి వేదాంతోపన్యాసము నుండి గ్రహించబడినది.